## రెండు కవితలు

జూలై 2007 » కవితలు

రచన: మూలా సుబ్రహ్మణ్యం

### తూనీగ ముద్దు

ఎగురుతూ ఎగురుతూ

చటుక్కున కొలను బుగ్గని

ముద్దు పెట్టుకుంది తూనీగ

తెరలు తెరలుగా..

సిగ్గు.

### ప్రేమ

నీ స్పర్శే నాలోని పాటని మేల్కొలిపింది

నేను పూర్తిగా నీలో మునిగి ఉంటాను

కేవలం మనిద్దరి కలయికనీ చూడ్డానికే

ఒకర్నొకరు తోసుకుంటారు సూర్యచంద్రులు

పూవులు రాలిపోతుంటాయి

యుగాలు గడిచిపోతుంటాయి

నువ్వు మాత్రం నా మీంచి ప్రవహించి

ఎల్లప్పటికీ నన్ను తేటగానే ఉంచుతావు

మన విషయంలో మరుపు, జ్ఞాపకం

మొదలైన మాటలకి అర్థమే లేదు

గులకరాయి తన సెలయేటిని

గుర్తుంచుకోడమూ, మర్చిపోడమూనా!

### (2 అభిప్రాయాలు) మీ అభిప్రాయం తెలియచేయండి »

1. **Sudheer Kumar Kothuri అభిప్రాయం:**

   July 1, 2007 10:09 pm

   చాలా బాగున్నాయి….అద్భుతం!

2. **Kameswara Rao అభిప్రాయం:**

July 3, 2007 8:10 am

మొదటి కవిత ముద్దుగా ఉంది. రెండవది పెద్దగా ఉంది:-)